## అనుమానాస్పద స్థితిలో శిశువు మృతి

మెహిదీపట్నం, డిసెంబర్ 26: అనుమానాస్పద స్థితిలో 35 రోజుల శిశువు మృతి చెందిన ఘటన ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల ప్రకారం.. ఆసిఫ్‌నగర్ శ్యాంనగర్‌లో నివసించే కత్తలన్న భార్య రేణుక(27) నవంబర్ 15న నిలోఫర్ ఆస్పత్రిలో పాపకు జన్మనిచ్చింది. 22న ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యింది. కాగా, శనివారం నాడు శ్యాంనగర్ ప్రాంత ఆశ వర్కర్ పాపకు టీకా వేయించడానికి రావాలని రేణుకకు సూచించింది. దీంతో స్థానిక అంగన్‌వాడీలో రేణుక పాపకు టీకా వేయించింది. సోమవారం మధ్యాహ్నం పడుకున్న పాపను నిద్ర లేపడానికి ప్రయత్నించగా పాప లేవలేదు. ఆందోళనకు గురైన రేణుక పాపను వెంటనే నిలోఫర్ ఆస్పత్రికి తీసుకువెళ్లింది. సాయంత్రం వరకు చికిత్స అందించినా లాభం లేకపోవడంతో పాప మృతి చెందినట్టు డాక్టర్లు తేల్చి చెప్పారు. టీకా వికటించే పాప మృతి చెందినదని తండ్రి కత్తలన్న పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.


**HIGH COURT FOR THE STATE OF TELANGANA :: AT HYDERABAD**

**TRCMP No.57 of 2023**

**Between:**

1. **M/s Vijay Durga Estates and Co. (since dissolved),** A partnership firm,having its registered office At 4-1-6/1, Ram Kote, Hyderabad, represented by its Managing Partner, Sri Kallem Venu Gopal Reddy S/o. Sri K. Yadagiri Reddy, aged about 45 years, Occ: Business, R/o.1683,Asmangadh, Malakpet, Hyderabad -36
2. **Sri Kalem Venu Gopal Reddy,** S/o Sri K.Yadagiri Reddy, aged about 45 years, Occ: Business, R/o No.1683, Asmangadh,Malakpet, Hyderabad-36 ...**Petitioners**

**AND**

1. **Alimineti Pandu Ranga Reddy,** S/o A.Narsimha Reddy, Occ: Business, R/o.H.No. 17-2-678, Near vegetable market, Madannapet, Saidabad, Hyderabad-59
2. **Dr. A.Ram Reddy,** S/o A.Shamba Reddy, H. No.6-62, Samatha Nursing Home, Ibrahimpatnam, Ranga Reddy District-501506.
3. **Ms.B.Deepthi,** W/o. B. Suman Reddy, H. No.17-1-382/K/B/1, Balaji Nagar, Champapet, Hyderabad-500059.
4. **A. Ashrith Reddy,** S/o. N.Vishnu Vardhan Reddy, Plot No. 317, Road No.9, B.N Reddy Nagar, Hyderabad-500070.
5. **G. Yadaiah Chinna,** S/o G. Venkaiah, Flat No.301,H.No.1-9-30,Lakshmi Residency, Road No.3, Viduth Nagar, Dilsukhnagar, Hyderabad-500060.
6. **G.Pedda Yadaiah,** S/o.G.Chinna Venkaiah, H. No.16-11-741/C/5/A, Subha Nilayam, Dilsukhnagar, Hyderabad-500 036.
7. **K.Ashok Reddy,** S/o K.LingaReddy, H.No.8-2-683/B/1, Raja Rajeswari Nilayam, Road No.12, Banjara Hills, Hyderabad-500 034.
8. **Anirudh Reddy,** S/o M.Jaipal Reddy, Flat No.G-1, Amurutha Palace, Street No.14, Lane No.3, Tarnaka, Secunderabad-500007.
9. **K.Akanksha,** D/o.K. Srinivas Reddy, H.No.17-1-382/K/B/11, Balaji Nagar, Champapet, Hyderabad-500059.
10. **K. Ravi** C/o. K. Karunakar Reddy, Plot No.19, H.No.17-1-382/N/19,Nagarjuna Colony, Champapet, Hyderabad-500059 ... **Respondents**

Take notice that the petitioners M/s Vijay Durga Estates and Co. (since dissolved), a partnership firm, having its registered office at 4-1-6/1, Ram Kote, Hyderabad, represented by its Managing Partner, Sri Kalem Venu Gopal Reddy S/o. Sri K. Yadagiri Reddy and Sri Kalem Venu Gopal Reddy S/o. Sri K. Yadagiri Reddy have filed TRCMP No. 57 of 2023 before the Hon'ble High Court praying to transfer OS No. 312 of 2015 on the file of the XI Additional Chief Judge and OS No. 1068 of 2017 on the file of the XXV Additional chief judge both at city civil court Hyderabad to any one court for simultaneous trial, as notice could not be served upon you by postal mode, the Hon'ble High Court permitted the petitioners to serve the notices on you by way of paper publication and posted the said transfer petition to 04.01.2024.

Hence, you are hereby requested to appear before the Hon'ble High Court either in person or through your counsel, failing which the matter will be decided on merits.

**M/s. M.V. DURGA PRASAD**
**BOTLA VENKATESWARA RAO, NAUSHEEN NAJM US SAHAR, Advocates,**
**Plot No.332-B, Phase-III, Road No.82, Jubilee Hills, Hyderabad- 500 096.**



**రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**
**ఇం.నెం. 3-4-1005/2/1, ఇంద్రాణి కాంప్లెక్స్, బర్కత్‌పుర, హైదరాబాద్-500 027.**

**రుణగ్రహీత/హామీదారులు మరియు సాధారణ ప్రజలకు వేలం అమ్మకం ప్రకటన**
సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్‌లోని 8(6) మరియు 9(1) క్రింద జారీ చేసిన నోటీసు
**సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం**

**దిగువ వారికి: శ్రీ కునాల్ గుప్తా,** ఇం.నెం. 1-2-303, ఫ్లాట్ నెం. 303, SNR ది లెజెండ్ అపార్ట్‌మెంట్, దోమల్‌గూడ, హైదరాబాద్-500 020 **(రుణగ్రహీత & తనఖాదారు).**
**శ్రీమతి దుర్గా అగర్వాల్,** ఇం.నెం. 1-2-303, ఫ్లాట్ నెం. 303, SNR ది లెజెండ్ అపార్ట్‌మెంట్, దోమల్‌గూడ, హైదరాబాద్-500 020 **(రుణగ్రహీత).**
**శ్రీమతి శిల్పా అగర్వాల్,** ఇం.నెం. 5-9-122/A/1/31, మహేశ్వరీ అపార్ట్‌మెంట్, ఆదర్శ్ నగర్, బషీర్‌బాగ్, హైదరాబాద్-63 **(హామీదారు).**
**శ్రీ రుచిన్ అగర్వాల్,** ఇం.నెం. 8-2-684/3/14, వేమిరెడ్డి ఎన్‌క్లేవ్, రోడ్ నెం. 12, బంజారా హిల్స్, హైదరాబాద్-34 **(హామీదారు).**
**శ్రీ నితిన్ కుమార్ అగర్వాల్,** ఇం.నెం. 5-9-122/A/1/31, మహేశ్వరీ అపార్ట్‌మెంట్, ఆదర్శ్ నగర్, బషీర్‌బాగ్, హైదరాబాద్-63 **(హామీదారు).**

**ఆస్తి వేలం కొరకు టైమ్ షెడ్యూల్ :**

| | |
|---|---|
| టెండర్ ఫారాల లభ్యత | **బర్కత్‌పురా శాఖ** వద్ద పని రోజులలో 29-01-2024 నుండి 31-01-2024 వరకు ఉ\|\| 10.30 గం. నుండి సా\|\| 5.30 గం. మధ్య |
| క్లోజ్డ్ బిడ్లు దాఖలు కొరకు చివరి తేది మరియు సమయం, లేదా ఆలోగా | 01-02-2024, సా\|\| 5.00 గం. వరకు |
| తనిఖీ/వెరిఫికేషన్ తేది | 02-02-2024, ఉ\|\| 11.00 గం. నుండి మ\|\| 2.30 గం. మధ్య |
| EMD చెల్లింపు | రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పేరున డి.డి./BPO |
| క్లోజ్డ్ బిడ్లు తెరుచుట | 03-02-2024 ఉ\|\| 11.00 గం.కు |
| వేలం ప్రదేశం & సమయం | రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పురా శాఖ, హైదరాబాద్ వద్ద **03-02-2024 ఉ\|\| 11.30 గం.కు** |
| రిజర్వు ధర | రూ. 4,00,00,000/- |
| బయానా | రూ. 40,00,000/- |
| గతంలోని తాకట్టు రుణభారాలు | రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హైదరాబాద్ |
| బిడ్ పెంపుదల మొత్తం | రూ. 1,00,000/- |

**వేలం ఆస్తి:** తనఖాపెట్టిన ఆస్తులు: శ్రీ కునాల్ గుప్తా, తండ్రి: శ్రీ రమణ్‌లాల్ అగర్వాల్‌కు చెందిన ఆస్తి షెడ్యూల్ **(సేల్ డీడ్ నెం. 2437/2019).** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా), GHMC కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో బాలానగర్ మండలం, కూకట్‌పల్లి గ్రామం వద్దగల 2000 చ.గజాలు లేదా 1672.2 చ.మీటర్ల విస్తీర్ణపు మొత్తం భూమితో 11616 చ.అడుగుల మొత్తం బిల్టప్ ఏరియాతో సర్వే నెం. 876లో మున్సిపల్ నెం. 7-20/26 కలిగిన సదరు ఆస్తి యావత్తూ. **సరిహద్దులు: ఉత్తరం:** ఎ.మైసయ్య ఆస్తి, **దక్షిణం:** ఆస్తి నెం. 7-20/26 భాగం, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్, **పడమర:** మైసమ్మ చెరువు.

**నియమ నిబంధనలు:**
1. వేలం ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అలా ప్రాతిపదికన నిర్వహించబడును.
2. సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద పేర్కొన్న నియమాలు/షరతులకు లోబడి అమ్మకం ఉంటుంది.
3. **కొనుగోలుదారు మా రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, హెడ్ ఆఫీస్ బర్కత్‌పురా బిడ్ ఫారం ఫర్ అప్లికేషన్‌లో లభించే పూర్తి నియమనిబంధనలను గమనించవలెను.**

**తదుపరి వివరాలకు సంప్రదించుటకు నెం. 9848335237.**

**తేది: 26-12-2023** — **అధీకృత అధికారి**
**ప్రదేశం: హైదరాబాద్** — రాజధాని కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బర్కత్‌పురా, హైదరాబాద్.


# పెరుగుతున్నాయే తప్ప.. తగ్గుతలేవు

- రోడ్డు ప్రమాదాల్లో పెరుగుతున్న పాదచారుల మరణాలు
- గతేడాది 110.. ప్రస్తుతం 121 మంది మృతి



సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): ఎన్ని చేసినా రోడ్డు ప్రమాదాలు తగ్గడంలేదు. పోలీసులు కఠినంగా వ్యవహరించినా వాహనదారుల్లో ఆశించిన మార్పు రావడంలేదు. దీంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయే తప్ప.. తగ్గుతలేవు. అందులోనూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో పాదచారులే అధిక సంఖ్యలో మరణిస్తున్నారు. ప్రమాదాల నుంచి పాదచారులను తప్పించేందుకు 31 చోట్ల పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటు చేసినా.. గత ఏడాది కంటే ఈ సంవత్సరం మృతుల సంఖ్య అధికంగానే ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్‌ను తగ్గించడం, నిర్లక్ష్యం డ్రైవింగ్‌పై పోలీసులు కొరఢా ఝులిపిస్తున్నారు. 2023లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 121 మంది పాదచారులు మృతి చెందారు. 2022లో ఈ సంఖ్య 110గా ఉంది. మృతిచెందిన పాదచారుల్లో ఎక్కువ సంఖ్యలో వృద్ధులు, యాచకులే ఉన్నారు. ఆ తరువాత ఉదయం, సాయంత్రం వాకింగ్ చేసే వారి సంఖ్య ఉంది. హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం వేలాది కొత్త వాహనాలు రోడ్డుపైకి వస్తున్నాయి. 2014లో 42 లక్షల వాహనాలు ఉండగా.. 2023లో 83 లక్షలకు పెరిగాయి. పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా.. రోడ్డు ప్రమాదాలకు తావులేకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ప్రమాదాలకు కారణమైన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఈ ఏడాది 37,866 కేసులు నమోదు చేశారు. ఇదిలాఉండగా.. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో భాగంగా రాగ్ (రోడ్డు యాక్సిడెంట్ అనాలసిస్ గ్రూప్)ను ఏర్పాటు చేసి, ప్రమాదానికి కారణాలను విశ్లేషించి తెలుసుకుంటున్నారు. సంబంధిత శాఖలను సమన్వయం చేసుకుంటూ ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నారు. నగర వ్యాప్తంగా 65 ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నట్టు అధికారులు గుర్తించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే చాలా వరకు రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని సీనియర్ పోలీసు అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టినట్టు చెప్పారు.

| పాదచారులు | మృతుల సంఖ్య |
|---|---|
| 60 ఏండ్లకు పైబడిన వారు | 23 |
| యాచకులు | 23 |
| వాకర్స్ | 18 |
| విజిటర్స్ | 3 |
| ఇతరులు | 54 |

### ఎన్‌ఫోర్స్‌మెంట్ శాతం పెరిగినా..!

ట్రాఫిక్ సాఫీగా వెళ్లే విధంగా చేస్తూ వాహనదారులు పక్కాగా నిబంధనలు పాటించే విధంగా అవగాహన తేవడం, నిబంధనలు అతిక్రమించే వారిపై కేసులు నమోదు చేస్తూ ట్రాఫిక్ పోలీసులు పలు చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు అర్ధరాత్రి తరువాత ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో అర్ధరాత్రి సమయంలో అతివేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్‌పై పోలీసులు ఫోకస్ పెట్టారు. అతివేగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీంతో 2023లో అర్ధరాత్రి తరువాత 1,11,736 కేసులు నమోదు చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ 2022తో పోలిస్తే, 2023లో 7 శాతం పెరిగింది.

| కేసుల నమోదు | సంఖ్య |
|---|---|
| 2022 | 46,42,357 |
| 2023 | 47,25,089 |

# చెప్పింది ఒప్పుకో.. లేకుంటే తాటతీస్తాం..

- విచారణ పేరుతో యువకుడికి చిత్రహింసలు
- కేపీహెచ్‌బీ కాలనీ పోలీసుల అత్యుత్సాహం
- ఘటనపై ఉన్నతాధికారుల దర్యాప్తు
- బాధ్యులపై చర్యలుంటాయి: ఏసీపీ శివభాస్కర్



పోలీసులు కొట్టిన గాయాలతో బాధితుడు ప్రవీణ్

కేపీహెచ్‌బీ కాలనీ, డిసెంబర్ 26: భార్య చెప్పినట్లు విడాకుల ఒప్పందంపై సంతకాలు చేయాలి.. లేకుంటే తాట తీస్తామన్నారు. దాహం వేస్తుందంటే ప్యాంట్ జిప్ ఓపెన్ చేసి నోట్లో ఉచ్చపోస్తామని బెదిరించారు. డీసీపీ ఆఫీస్ నుంచి ఫోన్ వచ్చింది.. ''మేము చెప్పినట్లు ఒప్పుకుంటావా.. లేదా.. అంటూ''.. అరికాళ్లు, అరిచేతులు, మోకాళ్లపై విచక్షణా రహితంగా కొట్టి చిత్ర హింసలకు గురిచేశారు. బాధితుడు లబోదిబోమని మొత్తుకుంటే నోటిలో కర్రలు పెట్టి మరీ చితకబాదారు. ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అసభ్యకరంగా దూషిస్తూ.. విచక్షణా రహితంగా ఓ వ్యక్తిపై దాడి చేశారు. సినిమాల్లోనే కనిపించే ఇలాంటి ఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకుంది. పోలీసులు, బాధితుడు తెలిపిన ప్రకారం.. గుంటూరు జిల్లాకు చెందిన మొవ్వ ప్రవీణ్ వివాహం అదే జిల్లాకు చెందిన అన్నమనేని శ్రీలక్ష్మితో 2018లో జరిగింది. కొన్నాళ్లకు వీరికి ఓ పాప పుట్టింది. ఆ తర్వాత భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో విడిపోయారు. భార్య ఫిర్యాదు మేరకు గుంటూరులోని దిశ పోలీస్ స్టేషన్‌లో ప్రవీణ్‌పై గృహహింస కేసు పెట్టింది. ప్రస్తుతం ప్రవీణ్ నిజాంపేటలో నివసిస్తూ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు.

### కేపీహెచ్‌బీ కాలనీ పీఎస్‌లో ఫిర్యాదు..

ప్రవీణ్ వద్ద తన సర్టిఫికెట్లు ఉన్నాయని, వాటిని ఇప్పించాలని భార్య శ్రీలక్ష్మి కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించింది. స్టేషన్ ఎస్సై గురువారం ప్రవీణ్‌కు ఫోన్‌చేసి, ఇన్‌స్పెక్టర్ పిలుస్తున్నారని చెప్పి స్టేషన్‌కు రప్పించుకున్నాడు. 4 గంటల పాటు స్టేషన్‌లో ఉంచుకుని తిరిగి పంపించారు. శనివారం ఉదయం ప్రవీణ్‌ను మరోసారి స్టేషన్‌కు పిలువగా.. గుంటూరులో శ్రీలక్ష్మి ఫిర్యాదు మేరకు నమోదైన కేసు విచారణ జరుగుతున్నదంటూ సంబంధిత పత్రాలను పోలీసులకు చూపించాడు. అలాగే, తాను కూడా ఆమెపై ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు. దీంతో ఎస్సై సందీప్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఫోన్లు, ఇతర వస్తువులు లాక్కొని.. ఇన్‌స్పెక్టర్ చాంబర్‌లోకి తీసుకెళ్లారు. అక్కడ ఎస్సై, కానిస్టేబుల్ అసభ్య పదజాలంతో చిత్రహింసలు పెట్టారు. డీసీపీ ఆఫీస్ నుంచి ఏసీపీ సార్‌కు ఫోన్‌కాల్ వచ్చింది.. అందుకే విచారిస్తున్నాం.. 'నీ భార్యకు సంబంధించిన సర్టిఫికెట్లు ఇవ్వాలి.. నీ భార్య చెప్పినట్లు విని కేసును పరిష్కరించుకోవాలి.. లేకుంటే మీ తల్లిదండ్రులు, బంధువులను కూడా జైల్లో వేస్తాం'.. అంటూ బెదిరించారు. చివరకు రాత్రి సమయంలో బంధువుల పూచీకత్తు మేరకు వదిలేశారని బాధితుడు వాపోయాడు. విషయాన్ని సోషల్ మీడియా ద్వారా సైబరాబాద్ సీపీకి ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది.

### ఉన్నతాధికారుల ఆరా..

కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్ స్టేషన్‌లో దర్యాప్తు పేరుతో ఓ వ్యక్తిని చిత్రహింసలకు గురిచేసిన ఘటన వెలుగులోకి రావడంతో మంగళవారం స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ శివభాస్కర్ సందర్శించారు. ఘటన తీరును తెలుసుకున్నారు. బాధితుడు, పోలీసుల నుంచి కూడా వివరణ తీసుకుని నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దర్యాప్తు చేసిన తర్వాత బాధ్యులైన వారిపై చర్యలుంటాయని ఏసీపీ తెలిపారు.

# నిషేధిత మాంజా విక్రయిస్తున్న వ్యాపారి అరెస్టు

*రూ. 15 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం*



సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయిస్తున్న ఓ పాత నేరస్తుడిని సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి భారీ ఎత్తున నిషేధిత మాంజాను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ శ్రీబాల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన భగవాన్ దాస్ బజాజ్, వేణుగోపాల్ బజాజ్ కొన్నేండ్ల కిందట జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. చార్మినార్, గుల్జార్ హౌస్ ప్రాంతంలో బజాజ్ పతంగ్ మాల్ పేరుతో పతంగులు విక్రయిస్తున్నాడు. గతంలో ఇతడు నిషేధిత మాంజా విక్రయిస్తున్నాడనే ఆరోపణలపై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. అయినా అతడు తన ప్రవర్తనను మార్చుకోలేదు. సంక్రాంతి పండుగ వస్తుండటంతో పతంగులకు భారీగా గిరాకీ ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకున్న భగవాన్‌దాస్ బజాజ్ నిషేధత నైలాన్ మాంజాను వివిధ బ్రాండ్ల పేరుతో తెప్పించి, అమ్మకానికి సిద్ధంగా ఉంచాడు. విశ్వసనీయ సమాచారం మేరకు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రాజు బృందం మంగళవారం బజాజ్ పతంగ్ దుకాణంపై దాడి చేయడంతో భారీ ఎత్తున నిషేధిత మాంజా లభించింది. ఈ మేరకు నిందితుడు భగవాన్‌దాస్‌ను అరెస్టుచేసి, అతడి వద్ద నుంచి రూ.15 లక్షల విలువైన 50 కాటన్లలో ఉన్న మాంజాను స్వాధీనం చేసుకున్నారు. గ్లాస్ కోటింగ్ నైలాన్ దారంతో కూడిన మాంజాను ఉపయోగించడంతో పర్యావరణానికి హాని కలుగుతుందని, పక్షులతో పాటు మనుషుల ప్రాణాలకు కూడా ముప్పు ఉంటుందని, దీనితో ఈ మాంజా వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని డీసీపీ తెలిపారు.

## చంపేస్తామని.. వ్యాపారికి దమ్కీ...

బండ్లగూడ, డిసెంబర్ 26: 'నిన్ను చంపేస్తే మాకు రూ.50 లక్షలు ఇస్తామంటున్నారు. నువ్వు మాకు కోటి రూపాయలిస్తే వదిలేస్తాం'.. అని గుర్తు తెలియని దుండగులు ఓ వ్యాపారికి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసిన ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితుడు సామ దామోదర్‌రెడ్డి తెలిపిన ప్రకారం.. తనకు ఓ గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి బెదిరిస్తున్నారని, లేదంటే ఈ నెల 27 వరకు చంపేస్తామని దుండగులు బెదించిరించినట్టు తెలిపారు. దీంతో ఆయన భయాందోళనకు గురై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.